ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

GHANTA CHAP CIGARS
ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి.
ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ జీర్ణశక్తికి తోడ్పడును.
Depot
N.H R. Nagar
4Lane, GUNTUR
రేవతి టుబాకో కంపెనీ,
గౌలిగూడ, హైదరాబాద్ (A. P.)

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122595

రు. 1,116/-లు బహుమానం
శుద్ధ కేరళ హస్త సాముద్రిక జ్యోతిషుని అడ్రసు కావలెను. తెలిసినవారు దిగువ అడ్రసుకు తెలియపరచ గోర్తాను.
వి. రాఘవయ్య,
C/o. దుర్గా రైస్ మిల్లు, పోస్ట్ నెం. 125.
గంగానమ్మపేట, తెనాలి-2,
గుంటూరు జిల్లా - ఆంధ్రప్రదేశ్.

సంపుటి 13 : : సంచిక 78 | విజయవాడ, సెప్టెంబరు 18, 1972 సోమవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

ఉగాండాపై వేయిమంది టాంజానియా సైనికుల దాడి

శత్రుదళాలు మసాకా పట్టణంవైపు చొచ్చుకొని వస్తున్నట్టు కంపాలా ప్రదాన సైనిక అధికారి ప్రకటన



విజయవాడ గాంధినగరంలో ఆదివారంనాడు రిక్షాతో ఢీకొనగా జరిగిన ఘోరమైన సిటిబస్సు ప్రమాదం దృశ్యం

సుమారు వేయిమంది టాంజానియా సైనికులు నేడు ఉగాండాపై దాడిచేసినట్టు ఉగాండా సైనిక ప్రతినిధి ప్రకటించాడు.

కంపాలా, సెప్టెంబరు 17— ఈ దాడి భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం ఏడున్నర గంటలకు జరిగినట్టు అయన చెప్పారు.

సరిహద్దు గ్రామం ముతుకాల వద్ద టాంజానియా సేనలు ఉగాండా భూభాగంలోనికి చొచ్చుకుని వచ్చినట్టు అయన పెల్లడించారు.

గ్రామాన్ని కాపాడుతున్న అయిదుగురు ఉగాండా పోలీసులను, పదిమంది సైనికులను శత్రువులు పట్టుకొన్నట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

టాంజానియా సైనికులు కంపాలాకు 150 కిలోమీటర్ల దూరంలోని మసాకా పట్టణంవైపు వస్తున్నట్టు ఆ ప్రతినిధి చెప్పాడు.

ఉగాండా రేడియో ఉదయం మామూలుగా వుండే కార్యక్రమాలను నిలిపివేసి, టాంజానియా దాడి గురించి ప్రకటించింది.

ముతుకాల గ్రామంతో సంబంధాలు విచ్ఛిన్నమైనట్టు సైనిక ప్రతినిధి చెప్పాడు.

ఉగాండా సైనికుల ప్రతిఘటన గురించి కాని, నష్టం గురించి కాని వెంటనే తెలియరాలేదు.

బ్రిటన్‌పై ఆరోపణ

ఈ దాడికి బ్రిటన్ ప్రోత్సాహం వున్నదని సైనిక దళాల ప్రతినిధి ఆరోపించాడు.

ఉగాండాపై దాడికి బ్రిటన్ పథకం వేసిందని, దానికి టాంజానియా సైన్యం దాడి నాంది కావచ్చునని ఆ ప్రతినిధి చెప్పారు.

బ్రిటిష్ పథకం గురించి ఉగాండా ప్రెసిడెంట్ అమిన్ పదిరోజుల క్రితమే అడ్డ ఐయలు చేశారని అయన అన్నారు.

దేశంలో పలువురు బ్రిటిష్ గూఢచారులు వున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసునని. వీరిలో కొందరు సైనికులనికూడా తెలుసునని అయన చెప్పారు.

పరిస్థితి అదుపులో వున్నదని, అందువల్ల భయపడవలసిన పని లేదని ప్రజలకు హామీ ఇచ్చారు.

బ్రిటిష్ పాస్‌పోర్ట్స్ కలిగిన 50వేలమంది ఆసియన్‌ల బహిష్కరణకు చేసిన ప్రభుత్వ నిర్ణయంపై ప్రతీకారంగా బ్రిటన్ ఈ చర్యలకు సిద్ధపడిందని అమిన్ ప్రకటించినట్టు తెలుస్తున్నది. బహిష్కరింపబడిన ఆసియన్‌లలో పెక్కుమంది బ్రిటన్ వెడుతున్నారు.

1971 లో సైనిక తిరుగుబాటులో అమిన్ చే పదవీచ్యుతుడైన మిల్టన్ ఒబోటే ప్రస్తుతం టాంజానియాలో వుంటున్నాడు.

ప్రస్తుతం టాంజానియా సేనల దాడికి గురిఅయిన ముతుకాల గ్రామం ఇరుగు పొరుగు ఆసియా దేశాల మధ్య గత సంవత్సరం జరిగిన సంఘర్షణకు ప్రధాన స్థానంగా వున్నది.

కంపాలా వీధులలో పలువురు సైనికులు కనబడుతున్నారు. సరిహద్దులకు అదనపు దేనలను పంపుతున్నట్టు తెలుస్తున్నది.

భద్రతాసంఘానికి విజ్ఞప్తి

భద్రతాసంఘం అత్యవసర సమావేశం జరపాలని ఉగాండా ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్టు సైనిక ప్రతినిధి చెప్పారు.

టాంజానియా దాడి పట్ల నిరసన తెలుపుతూ బక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్‌కు, ఆఫ్రికా సమైక్యతా సంస్థ ప్రధాన కార్యదర్శికి టెలిగ్రామ్స్ పంపినట్టు సైనిక ప్రతినిధి చెప్పారు.

(మిగతా 3 వ పేజీలో)

టాంజానియా చర్యకు బ్రిటన్ ప్రోత్సాహం వున్నట్టు ఆరోపణ: భద్రతా సంఘానికి ఫిర్యాదు

విజయవాడలో భారీ వర్షం

పెక్కుచోట్ల వాహనాల రాకపోకలకు అంతరాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్. 17 — నేటి సాయంత్రం విజయవాడలో గంటసేపుకు పైగా కుంభవృష్టిగా వర్షం కురవడంతో పల్లపుప్రాంతాలు జలమయమైనాయి.

నేటి సాయంత్రం 5-30 గంటల వరకు 55.5 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

వీధులలో మోకాలిలోతుకుపైగా నీరు నిలవడంతో కొన్ని ప్రాంతాలలో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయినాయి.

వన్‌టౌన్ చేపల మార్కెట్ సమీపంలోని మురుగు కాల్వలో పడిపోయినట్టు చెప్పబడుతున్న అయిదేండ్ల బాలికకోసం గంటల తరబడి వెదికారు.

ఆ ప్రాంతంలో రోడ్డుమీద తొడిలోతు నీరు నిలిచింది.

ఈ సంవత్సరం ఇంత పెద్ద వర్షం ఇంతవరకు పడలేదు.

రాత్రివరకు ఆకాశం మేఘావృతమైంది. అడపాతడపా తుపరపడుతునేవుంది.

రాష్ట్రపతి శ్రీ గిరికి నేడే హైదరాబాద్‌లో వీడ్కోలు

హైదరాబాద్, సెప్టెంబరు 17— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సెప్టెంబరు 18 వ తేదీ రాత్రి 10 గంటలకు సికిందరాబాద్ నుంచి స్పెషల్ రైలులో బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు. ఆయనకు సికిందరాబాద్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు చెప్పడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

విజయవాడ సిటీబస్ ప్రమాదంలో బాలిక మృతి

మూడు రోజుల వ్యవధిలో మూడు ప్రమాదాలు జరగగా, ముగ్గురి బలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబర్ 17— గాంధినగరంలో నేటి ఉదయం జరిగిన సిటీబస్సు ప్రమాదంలో పది సంవత్సరాల బాలిక అక్కడికక్కడే మరణించడం జరిగింది. బాలిక మెదడు తాలూకు మాంసపు కండలు చిందరవందరగా పడడంతో అక్కడ వున్న ప్రజలు భీతావహం చెందారు.

శ్రీ ఇ. ఎ. హాప్ కిన్సు అనే అతను దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ కార్యాలయం ఎకౌంట్సు ఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తూ సత్యనారాయణపురం రైల్వే కాలనీలో కాపురం వుంటున్నాడు.

అతని భార్య శ్రీమతి హాప్‌కిన్సు. పది సంవత్సరాల పెంపుడు కుమార్తె ఉదయం ఎనిమిది గంటల సమయంలో రైల్వే కాలనీలో రిక్షా ఎక్కి పూర్ణానందపేటలోని చర్చికి బయలుదేరి వస్తున్న సమయంలో గాంధినగరంలోని సిటీసెంట్రల్ టీ స్టాల్ ఎదురుగా సత్యనారాయణపురం నుంచి చిట్టినగర్ వెడుతున్న సిటీబస్ అతి వేగంతోవచ్చి ముందు వెడుతున్న రిక్షాను గుద్దుకొనడం జరిగింది.

అందులో ప్రయాణం చేస్తున్న శ్రీమతి మేరీహాప్ కిన్స్ అమె కుమార్తె కుమారి లూసీమేరీ అ అదురు దెబ్బకు ఎగిరి రోడ్డుకు ఇరు ప్రక్కలా చెరిఒకరు పడిపోయారు. ఇంతలో రోడ్డు ప్రక్కన పడిపోయిన కుమారి లూసీ మీదుగా సిటీ బస్సు వెళ్ళడం తృటికాలంలో కుమారి లూసీ తల చితికిపోయి, మెదడుకు సంబంధించిన

(మిగతా 3 వ పేజీలో)

8.33 శాతం కనీస బోనస్

చెల్లింపు విధానంపై చర్చల వైఫల్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17— ఈ సంవత్సరం కార్మికులకు 8.33 శాతం కనీస బోనస్ చెల్లింపు విధానానికి సంబంధించి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఖాడిల్కర్ రెండు కేంద్ర ట్రేడ్‌యూనియన్ సంస్థల కార్మిక ప్రతినిధులతో జరిపిన చర్చలు ఫలింపలేదని తెలుస్తున్నది.

ఐ.ఎన్.టి.యు.సి. ప్రతినిధి శ్రీ రామాను జంతోను, ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధి శ్రీ సతీష్ లుముంబాలతో శ్రీ ఖాడిల్కర్ రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

8.33 శాతం కనీస బోనస్‌లో కొంత భాగం నగదు రూపంలో చెల్లించి నాలుగు శాతం కార్మికుల ప్రావిడెంటు ఫండుకు చెల్లించే విషయం అంగీకరిస్తారో లేదో తెలుసుకొనడానికి ఈ చర్చలు జరిగినవి.

బోనస్ సమీక్ష సంఘం సమర్పించిన రెండు వివేదికలను గురించి చర్చించిన ఆర్థిక, రాజకీయ వ్యవహారాల మంత్రివర్గ సంఘాల సంయుక్త సమావేశంలో కనీస బోనస్ 8.33 శాతం చెల్లించాలన్న సూచనను సుముఖత తెలుపుతూ బోనస్‌లు నాలుగు శాతం కార్మికుల ప్రావిడెంటు ఫండ్‌కు కలపాలని సూచించింది.

'ప్రచారసాధనాల అభివృద్ధికి విదేశీ సహాయం కూడదు'

హైదరాబాద్‌లో భారత్ టెలివిజన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

1974 నాటికి హైదరాబాద్‌లో టెలివిజన్ కేంద్రం సంస్థాపనకు తాను కృషిచేయగలనని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 17— విదేశీ సహాయంతో దేశంలోని ప్రచార ప్రసార సాధనాల సంపత్తిని త్వరగా అభివృద్ధి చేయడానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తన వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

మనకు వుండే వనరులు, అవకాశాలను పూర్తి పరిశోధనను వుపయోగించుకుంటూ నెమ్మది నెమ్మదిగా ప్రచారసాధనాలఅభివృద్ధిని సాధించుకొనడమే లేకత్వరితంగా అభివృద్ధిని సాధించడానికి విదేశీ సంస్థల సహాయాన్ని కోరడమా"అన్న విషయంలో మొదటిదానికే ప్రాముఖ్యం ఇచ్చి, దానిని ప్రోత్సహిస్తానని అయన అన్నారు. త్వరగా అభివృద్ధిని సాధించడానికి లోగడ విదేశీ ఏజెన్సీల సహాయ సహకారాలు పొందడానికి తీసుకున్న చర్యలను ఖండించడానికి కూడా వెనుకాడనని అయన స్పష్టం చేశారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి ఉదయం ఇక్కడ బేగంపేటలోని భారత్ టెలివిజన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ ఈ విషయాలను తెలియజేశారు.

అంతకుముందు అయన, 20 లక్షల రూపాయల ఖర్చుతో ఇక్కడ బేగంపేటలో రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్, భారత్ టెలివిజన్ సంస్థ సంయుక్తంగా నెలకొల్పిన టెలివిజన్ సెట్ల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఫ్యాక్టరీకి "భారత్" అని నామకరణం చేయడం జరిగింది.

సభలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇంకా మాట్లాడుతూ భారత దేశానికి సంబంధించిన బ్రాడ్‌కాస్టింగ్, టెలివిజన్ సిస్టమ్‌లకు విదేశాల ప్రభావం పడకుండా వుండడానికి చర్యలు తీసుకొనడం జరుగుతుందని అన్నారు. రేడియో టెలివిజన్‌సిస్టమ్‌లు బహుసున్నితంగా వుండే అత్యంత శక్తివంతమైన ప్రచార సాధనాలని ఇవి మన జాతీయ ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇంతటి శక్తి కలిగిన వీటి వ్యవహారాలను పరులకు అప్పగిస్తే మన

(మిగతా 3 వ పేజీలో)

పాలస్తీనా గెరిల్లాలకు లెబనీస్ సైన్యం అల్టిమేటం

తమ గ్రామాలన్నింటి నుంచి ఖాళీచేయాలని ఆదేశం

డమాస్కస్, సెప్టెంబర్ 17— అన్ని లెబనాన్ గ్రామాలనుంచి పైదొలగవలసిందిగా పాలస్తీనియన్ కమాండోలకు లెబనీస్ సైన్యం నేడు అల్టిమేటం ఇచ్చినట్టు ఇక్కడ ఫతే అరబ్ గెరిల్లా సంస్థ ప్రకటించింది.

కాగా, దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ సేనలు ముట్టడిజరపగా కనీసం 40 మంది అరబ్ గెరిల్లాలు, 17 మంది లెబనీస్ సైనికులు మరణించినట్టు నిన్న టెల్‌అవీవ్‌లో ఇజ్రాయెల్ సైనిక ఉన్నతాధికారి తెలియచేశారు.

ఆక్రమిత గోలన్‌హైట్స్ ప్రాంతంలోని ఇజ్రాయిలీ స్థావరాలపై సిరియన్ పదాతిదళాలు పెక్కుసార్లు శతఘ్ని కాల్పులను జరిపినట్టు నేడు టెల్‌అవీవ్‌లో సైనికాధికారి ప్రకటించారు.

నిన్న దక్షిణ లెబనాన్‌పై ముట్టడి జరిపుహోర్, అల్ అమ్మియా, తైదాలోని జనావాసిన ఇజ్రాయిలీ సేనలు రాషామా, అల్- వాన ప్రాంతాలపై అగ్ని వర్షం కురిపించి నట్టు ఫైటర్‌విమానాలు అబ్రిహా, నదాటియా తదితర లెబనీస్ పట్టణాలు, గ్రామాలపై బాంబులువేసినట్టు నేడు బీరూట్‌లో టాస్ ప్రతినిధి ప్రకటించారు.

ఇజ్రాయిలీ విమానాలు పౌరగ్రామాలను తీసికొని వెడుతున్న అంబ్యులెన్స్‌లపైన కూడా బాంబులు వేసినట్టు టాస్ ఆరోపించింది.

కాగా, ఇజ్రాయెలీ సేనలు అయినటా, బింట్ జెబెయిల్, అల్-తెయిరా, అల్-కంటారా అనే జనావాస ప్రాంతాలను స్వాధీనం చేసికొన్నట్టు నేడు పాలస్తీనియన్ వార్తా సంస్థ వెల్లడించింది.

నిన్న రాత్రి లెబనీస్ సైనిక నాయకత్వం ఒక పత్రికా ప్రకటనచేస్తూ, అల్-కనా-టిర్ ప్రాంతంలో ఇజ్రాయిలీ సేనలకు భారీ నష్టాలు కలిగినట్టు తెలియజేసింది.

అల్-కనా-టిర్ ప్రాంతంలో ఇజ్రాయిలీ సేనలను లెబనీస్ సైన్యం త్రిప్పికొట్టినట్టు కూడా ఈ ప్రకటన తెల్పుతున్నది.

పహరునా-తాబియా రంగంలో లెబనీస్

(మిగతా 3 వ పేజీలో)

గెరిల్లాల తిరస్కృతి

బీరూట్, సెప్టెంబర్ 17— దేశం నుంచి తమను వెళ్ళిపోవలసిందిగా లెబనాన్ సైన్యం జారీ చేసిన అల్టిమేటమ్‌ను పాలస్తీనా గెరిల్లాలు తిరస్కరించారు. కమాండోలకు, లెబనాన్ సైన్యానికి మధ్య సంఘర్షణ అనివార్యమని కూడా వారు హెచ్చరించారు.

దేశంలో లఘుపరిశ్రమల స్థాపనకు ప్రత్యేక శ్రద్ధ

హైదరాబాద్‌సభలో కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 17— ఏవో కొన్ని భారీ పరిశ్రమలను నెలకొల్పడం కంటె విస్తృతంగా లఘుపరిశ్రమలను నెలకొల్పడానికి ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని కేంద్ర పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

నగరం పారిమేరలలోగల కతెడాన్‌పల్లి వద్దుం ఉపాధికల్పనకోసం నెలకొల్పబడిన సంస్థల వ్యవస్థకు శంకుస్థాపనచేస్తూ అలా అన్నారు.

భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలు, ఉక్కు కర్మాగారాలను వెనుకబడిన రాష్ట్రాలలో వందలకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించినందువల్ల ఏవో పరిమితమైన ప్రాంతాలకు మినహా అంతిన మేరకు

(మిగతా 3 వ పేజీలో)

మరణము
గుడివాడలో ఎలక్ట్రిసిటీ బోర్డు అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న
శ్రీ ఎస్. వినయబాబు
అతి పిన్నవయసులో తన 38వ ఏట మద్రాసులో 10-9-1972వ తేదీన తన సతీమణిని వియోగదుఃఖంలో వదలి అకస్మికంగా కాలధర్మం చెందారు.
ఆయన గుంటూరు, కృష్ణాజిల్లాలో విద్యాభ్యాసంతో, చిత్తశుద్ధితో ప్రజాహితంకలదైన పనిచేశారు. ఇటీవల కైకలూరువద్ద మిక్కిలి స్వల్పకాలంలో సబ్ స్టేషన్ నిర్మించడంలో ఆయన ప్రదాన బాధ్యత వహించారు. తాను పని చేసిన ప్రతిచోట ఆయన ఉన్నతాధికారుల, సహోద్యోగుల, ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఆయన గత నవంబర్‌లో బందరులో మరణించిన శ్రీ తిరివరపు సత్యనారాయణగారి మూడవ కుమారుడు.

పనామా గోల్డెన్ టొబాకో వారి ఉత్పత్తి
విజయ మిచ్చే సిగరెట్ విజయుని హాక్కు!

సత్యవేడు సమితి కార్యాలయం భవనానికి శంకుస్థాపన

ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డిచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17— రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి మొన్న ఉదయం సత్యవేడులో స్థానిక పంచాయతీ సమితి కార్యాలయం భవనానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కిలారి గోపాల నాయుడు అధ్యక్షత వహించారు.

తొలుత ఇద్దరు మంత్రులు శ్రీయుతులు వి.వి. సుబ్బారెడ్డికి, కె. గోపాల్ నాయుడుకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. రామస్వామి రెడ్డి కానున సభ్యులు శ్రీ సి. దాస్. సత్యవేడు సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి స్వాగతం చెప్పి వారిని పుష్పమాలాలంకృతులను చేశారు.

సభలో ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ వేణుగోపాలరెడ్డి సమర్పించిన సన్మాన పత్రంలో పెక్కు కోరికలను కోరారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సమితి తరపున తనకు సమర్పించిన సన్మాన పత్రంలో పేర్కొన్న కోర్కెలు తాలూకాలోని దుర్భిక్ష పరిస్థితుల గురించి ప్రస్తావించారు.

ఈ తాలూకాలోని పేదలకు వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం నుంచి సత్వర సహాయం లభించేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డునుంచి అవసరంగా మరి పది లక్షల మేరకు ఆర్థిక సహాయం లభించడానికై ప్రయత్నిస్తానని మరొక ఐదు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు. గ్రామీణ విద్యుదీకరణ పథకం అమలుకు ఇదివరకే 10 గ్రామాలను ఎన్నికచేయడం జరిగిందని ఈ ప్రాంతంలో గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు సక్రమంగా కొనసాగడానికి కృషిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జిల్లా పరిషత్తు రోడ్లను ప్రభుత్వం తీసుకునే విషయం గురించి ఈ నెల 25న జరిగే రోడ్ల భవనాలశాఖ సెమినార్‌లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

విజయపురం, నాగలాపురం, టి.పి. కోట ప్రాంతాలను కలుపుతూ శ్రీహరిపురం నుంచి వంగూరు వరకు రోడ్డు నిర్మించాలని పంచాయతీ సమితి అధ్యక్షుడు కోరారు.) ఈ రోడ్డు నిర్మించే బాధ్యతను రోడ్లు, భవనాల శాఖ స్వీకరిస్తుందని ఉప ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. రోడ్డు నిర్మాణానికి జిల్లా పరిషత్తు నిర్ణయించిన రేట్లను రోడ్లు భవనాల శాఖ పెంచుతుందని అవి సమితి అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపే కంట్రాక్టర్ల దృష్టిని ఆకర్షించగలవని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు కొనసాగించడానికి ప్రధాని 28 కోట్ల రూపాయల మొత్తాన్ని మంజూరుచేస్తూ ప్రకటన చేసినందుకు ఉప ముఖ్యమంత్రి హర్షం ప్రకటిస్తూ అమెరికా కృతజ్ఞతలు తెలిపారు ప్రధాని ఇచ్చే మొత్తంనుంచి ప్రతి జిల్లాకు కోటి రూపాయలకు పైగా ఆర్థిక సహాయం లభించడానికి వీలుకలుగుతుందని అన్నారు. ప్రతి సమితికి 10 లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం లభిస్తుందని ఆయన చెప్పారు. ఈ మొత్తాలలో ప్రతి సమితి ప్రాంతంలో రోడ్లు, ఇరిగేషన్, మంచినీటి సరఫరా కార్యక్రమాలు వెంటనే ప్రారంభించవచ్చునని అన్నారు. ఈ ఆర్థిక సహాయం దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన ప్రజలను హెచ్చరించారు.

సభలో రాష్ట్ర మంత్రి శ్రీ కె. గోపాల నాయుడు, శాసనసభ సభ్యుడు శ్రీ పి. దాసు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. రామస్వామిరెడ్డికూడా మాట్లాడారు. చిత్తూరు కలెక్టరు శ్రీ వళియప్పన్ ప్రసంగిస్తూ సత్యవేడు సమితికి త్వరలో రిగ్ యంత్రాన్ని పంపడం జరుగుతుందని చెప్పారు.

ఆర్. టి. సి. మజ్దూర్ యూనియన్ వార్షిక సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 17— రోడ్డు రవాణా సంస్థలో పనిచేసే అప్రెంటిస్ డ్రయివర్లకు, కండక్టర్లకు సవరించిన వేతనాలను వేతనాల బకాయిలను అనుమతించాలని కోరుతూ సంస్థ మజ్దూర్ యూనియన్ వార్షిక సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో మేనేజ్‌మెంటును కోరారు.

బస్సులలో టిక్కెట్టులేని ప్రయాణీకులను పోలగించడానికి త్వరగా సంచార చేకింగ్ స్క్వాడ్లను నియమించని పక్షంలో, యూనియన్ ఆందోళన జరపగలదని ఆ సమావేశంలో నిర్ణయించారు.

యాక్సిడెంట్లకు గురైనవారికి పరిహారాలు కల్పించాలని, హైదరాబాద్‌ను 'ఏ'తరగతి నగరం కింద గుర్తించినందువల్ల ఇంటిఅద్దె భత్యాన్ని, నగర అలవెన్సును పెంచాలని ఈ సమావేశం మరొక తీర్మానంలో కోరింది.

కేరళ ప్రభుత్వ ప్రౌఢమిక ఉపాధ్యాయుల సంఘం వారు తమ కోరికల గురించి తెలియజేసే నిమిత్తం రెండు వారాలు ఆందోళన నిర్వహిస్తారు.

వ్యవసాయాభివృద్ధికి 15 కోట్ల ఖర్చుతో పథకాలు

కేంద్రానికి పంపినట్టు గూడూరు సభలో మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, సెప్టెంబరు 17—

వ్యవసాయరంగం అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం రు 15 కోట్ల ఖర్చుతో పథకాలు, అంచనాలను తయారుచేసి వాటిని కేంద్రానికి పంపిందని ఇదివరకే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రాష్ట్రానికి రు 28 కోట్లు ఇచ్చారని రాష్ట్ర సాంఘిక సంక్షేమం శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన సభలో వెల్లడించారు.

ఈ డబ్బు అందగానే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలవరకు మెరుగుపడగలదని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వంనుంచి నిధులు అందిన వెంటనే దుర్భిక్షంవల్ల బాధలకు లోనవుతున్నవారు పైవేటు దావులకు పూడికలు తీయించి వాటిని లోతుగా త్రవ్వించుకొనడానికి వీలుగా వారికి తక్కువీటిబిళ్లలు పంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గూడూరు పట్టణంలో రు. 250.000 ఖర్చుతో కాళ్వత ప్రాంతపడికపై సహాయ కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు తెలిపారు.

గూడూరు పట్టణంలోని మంచినీటి దావులకు పూడికలు తీయించి వాటిని లోతుగా త్రవ్వించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కేంద్రప్రభుత్వంనుంచి రాష్ట్రానికిఅందే 15 కోట్ల రూపాయల మొత్తంలో గూడూరు పట్టణానికి సరియైన వాటా లభించేటట్టు చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

గూడూరు పట్టణానికి బృహత్తర కార్యక్రమం కింద కొన్ని మైనర్ ఇరిగేషన్ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

సహాయ కార్యక్రమాల కోసం ఇచ్చే డబ్బు సద్వినియోగం అయ్యేటట్టు చూడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మధ్యతరగతి, పేదవర్గాలవారికి బియ్యం, చక్కెర తదితర జీవితావసర వస్తువులు సక్రమంగా అందడానికై వాటిని చౌక డిపోలు, కోపరేటివ్ స్టోర్స్‌లద్వారా సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేసినట్టు ఆయన చెప్పారు.

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి అధ్యక్షత వహిస్తూ దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగడానికి కొన్ని సూచనలు చేశారు.

సహాయ కార్యక్రమాల నిర్వహణలో పార్టీ రాజకీయాలకు స్థానంలేకుండా వుండేటట్టు చూడాలని ఆయన మంత్రిని కోరారు. ఈ ఏర్పాటు జరిగితే బాధలలో వున్నవారికి అర్హులకు వాటిఅందించిన సహాయంపూర్తిగా అందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

తొలుత గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు స్వాగతంచెప్పి ఆయనకు పంచాయతీ సమితి తరపున స్వాగతపత్రం సమర్పించారు.

గూడూరు సమితి ప్రాంతంలో తరచ్చిన పంచనీటి ఎద్దడి గురించి సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డి మంత్రికి సమర్పించిన స్వాగతపత్రంలో ప్రస్తావించి నీరులేని కారణంవల్ల ఫిల్టర్ పాయింట్ల క్రిందవేసిన పైప్లు, నిమ్మతోటలు దెబ్బతిని పోయినట్టు పేర్కొన్నారు. నెల్లూరు కలెక్టరు సహాయ కార్యక్రమాలఅమలుకు మంజూరుచేసిన రు॥ 20 వేల రూపాయల మొత్తం భాధలలో వున్న ప్రజల అవసరాలు తీర్చడానికి సరిపోదని ఆయన తెలియచేశారు.

ప్రభుత్వం నుంచి గూడూరుకు తగు సహాయం అందేటట్టు చూడాలని శ్రీ గోపాల రెడ్డి మంత్రి శ్రీఎం.వి. కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు.

గూడూరు సమితి బి. డి. ఓ. శ్రీ బి. రఘురాయుడు గూడూరు సమితి గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులను వివరించి వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకునేటట్టు చూడాలని మంత్రిని కోరారు.

పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ ఈపూరు సుమారస్వామిరెడ్డి గూడూరు తాలూకాలోని దుర్భిక్ష ప్రాంతాల పరిస్థితుల గురించి మంత్రికి వివరించారు. దుర్భిక్ష ప్రాంతాలలోనివారికి ప్రభుత్వం మంచి వెంటనే తగు సహాయం అందేటట్టు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖ జిల్లాలో పైర్ల పరిస్థితి

విశాఖపట్నం, సెప్టెంబరు 17— విశాఖపట్నం జిల్లాలోని చింతపల్లి, పాడేరు, శృంగవరపుకోట విజయనగరం సమితి శాలూకాలలోని వ్యవసాయ భూములలో 12 శాతం మేరకు వరినాట్లు పూర్తి అయినట్టు జిల్లా కలెక్టరు నిన్న ప్రకటించారు.

ఈ సంవత్సరం జిల్లాలోని వర్షపాతం బహు స్వల్పమని దీనివల్ల వ్యవసాయం నీటి వనరులలో నీరులేదని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా విశాఖ జిల్లాలో వార్షిక వర్షపాతం 1060 మిల్లీ మీటర్ల మేరకు వుండవలసి వుండగా ఈ సంవత్సరం జూన్ నెలనుంచి సెప్టెంబరు నెలవరకు 436 మిల్లీమీటర్ల మేరకు మాత్రమే వర్షాలు పడ్డాయని వర్షాభావంవల్ల నారుమడ్లు ఎండిపోతున్నాయని కలెక్టరు ప్రకటనలో తెలిపారు.

ఇక్రా, రాగి, వేరుశనగ మొదలైన మెట్టపైర్ల పరిస్థితి తృప్తికరంగాలేదని మెట్టపైర్ల పంట దిగుబడి 12 శాతంనుంచి 27 శాతం మేరకు మాత్రమే వుండగలదని అంచనా వేసినట్టు ఆయన తెలిపారు. సాధారణంగా జిల్లాలో 176000 హెక్టార్లలో మెట్టపైర్లు వేయడం వున్నదని ఈ ఏడాది 136,000 హెక్టార్లలో మాత్రం పైర్లువేయడం జరిగిందని విశాఖ కలెక్టరు ప్రకటనలో తెలియచేశారు.

దేశంలో విద్యార్థులు రాజకీయాలలో చురుకుగా పాల్గొనాలని స్వతంత్ర పార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ సీబూమోడి విజ్ఞప్తి చేసినట్టు బొంబాయి వార్త.



"దుర్భిక్షంపై యుద్ధం"

'కృష్ణాజిల్లా మెట్టప్రాంతాలకు సాగర్ జలాలు అందాలి'

—శాసన సభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17— కృష్ణా జిల్లా మెట్ట తాలూకాలైన నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, నూజివీడు తాలూకాల ప్రజానీకం అనావృష్టి కారణంగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటున్నారని శాసన సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు నేడు ప్రకటించారు.

ఆయన ప్రకటన ఈ విధంగా వుంది:

"ఈ తాలూకాల పరిస్థితి చూస్తే దయాంధోళనలు కలుగుతున్నాయి. ఈ ప్రాంతాలకు ప్రభుత్వం ఇచ్చిన సహాయ విధుల నుంచి జీవనోపాధి కొరకు కేటాయించిన కరవు పనులు వారం రోజులలోనే పూర్తి అయినాయి. ప్రజలకు పనిపాటలు లేవు. తిండిగింజలులేవు. పశువులకు మేత లేదు. కనుక ఈ ప్రాంత ప్రజానీకాన్ని ఆదుకొనడానికి నాగార్జునసాగర్ ఎడమ కాలువ పని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇటీవల భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆంధ్రప్రదేశ్ పర్యటించిన విమ్మట 23 కోట్ల రూపాయలు సహాయ కార్యక్రమాలకు కేంద్ర సహాయం ప్రకటించారు. వాటిలో ముఖ్యంగా నాగార్జునసాగర్ కాల్వల త్రవ్వకపు పని నిమిత్తం ఎక్కువ నిధులను కేటాయించవలసిన దిగా రాష్ట్ర ప్రభుత్వంవారిని కోరుతున్నాను. దానివల్ల ఖమ్మం జిల్లాలోని కొంత ప్రాంతానికి, కృష్ణాజిల్లాలోని నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, నూజివీడు తాలూకాలలోని ప్రజానీకానికి పని కల్పించి జీవనాధారం కల్పించడం, నిర్మాణాత్మకమైన శాశ్వత కరవు నివారణకు పరిష్కారం కాగలదు.

"పైన చెప్పిన ఖమ్మం, కృష్ణా జిల్లాలలోని మెట్ట తాలూకా ప్రజానీకానికి శాశ్వత రక్షణ కల్పించవచ్చు. కనుక ప్రభుత్వం వారు దూరదృష్టితో విషయాలను పరిశీలించి నాగార్జునసాగర్ ఎడమ కాలువ పనిని ఈ కరవుపోయేలోగా ప్రారంభించవలసినదిగా కోరుతున్నాను. అవసరమైనచో ఇంకా ఎక్కువ కేంద్ర సహాయాన్ని కోరవలసినదిగా మనవిచేస్తున్నాను.

"అదేవిధంగా కృష్ణాజిల్లా మెట్టప్రాంతాలలో నీటుపుల మేత కొరత ఎక్కువగా వున్నది. ప్రభుత్వం డెల్టా ప్రాంతాలనుంచి పశుగ్రాసాన్ని తరలించి ఎక్కువ సహాయం చేయవలసిందని కోరుతున్నాను. రైతులు స్వయంగా ఈ పశుగ్రాసం తెచ్చుకొనుటం దగా. ప్రభుత్వ అధికారుల అనవసర జోక్యంవలన రైతులకు ఇబ్బంది కలుగుతున్నది. కనుక డెల్టా ప్రాంతం నుంచి పశుగ్రాసం తెచ్చుకునే రైతులకు చెక్‌పోస్ట్ అధికారులనుంచి గాని, పోలీసులనుంచి గాని ఎ విధమైన ప్రతిఘటనలు లేకుండా రైతులను కాపాడవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను.

"చాకలకొత్తపాలెం, రేటాయింపులు అనాలోచితంగా జరిగాయి. ఎస్సీల ప్రజానీకమున్న గ్రామాలకు, తక్కువ ప్రజానీకమున్న గ్రామాలకు ఒకే విధంగా కేటాయించడం జరిగింది. కనుక ప్రజానీకం ప్రాదేశికపై కోటా కేటాయించాలి. బాగా ప్రజలకు ఉపయోగ పడే పంథలకు ఈ దురాలోచన కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"ఇంకొక్క ముఖ్యమైన విషయం భూమి లేని ప్రజానీకం తిండిలేని పరిస్థితిలో వున్నారు. కనుక ఒక్కొక్క కుటుంబానికి 50 రూపాయల చొప్పునలుకాన్ని మంజూరు చేయవలసిందని కోరుతున్నాను. అదే విధంగా ఋణ సహాయం, ఋణరూపేణ ఎరువుల సహాయం ప్రతిగ్రామానికి సరఫరా చేసి, గ్రామీణ రైతాంగం, వేసవిపనికాన్ని ఆదుకోవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను.

కాకినాడలో పంచదారకు కటకట

కాకినాడ, సెప్టెంబర్ 17— పంచదార కార్డులపై కాకినాడ పౌరులకు నవతి పండుగకు చక్కెర అరిందలేదు. పరిగిదా, సెప్టెంబర్ నెలకు రావలసిన సాధారణ కోటా కూడా రేషనింగ్ డీలర్లకు విడుదల చేయలేదు. పంచదార మార్కెట్‌లో కిలో మూడున్నర రూపాయల చొప్పున అమ్ముతున్నారు.

రేపే పంచదార పంపిణీ క్రమబద్ధంగా పుండరం లేదు. అయిదుగురు కంటె ఎక్కువ మంది సభ్యులు వున్న కుటుంబాలకు ఒక కిలో కార్డులు ఇచ్చారు. అయిదుగురు కంటే తక్కువ వున్న కుటుంబాలకు రెండు కిలోల కార్డులు ఇచ్చారు.

రిజిస్టర్డు ప్రతి నెల నాలుగేడు పర్యాయం తెప్పించుకున్నారని, కేటాయించిన కార్డుల సంఖ్య ఆధారంగా పంచదారను ఇవ్వడం లేదని డీలర్లు ఫిర్యాదు చేస్తున్నారు.

ఇచ్చాపురం తాలూకా: తుపాను భీభత్సం

కవిటి, సెప్టెంబర్ 17— స్థానిక ఇందిరా యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బైరాగి ఈ కింది విధంగా తెలియజేశారు:

"శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం తాలూకా కవిటి, ఉద్దానం కోస్తా ప్రాంతంలో రెండు దవ రోజు రాత్రి 12 గంటలు మొదలు 11 వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకు వీధ్వంసంతో కూడిన పెనుతుపాను వీచింది.

సుమారు పదకొండు నెలల నుంచి వర్షాభావంతోవున్న తరుణంలో ఈ పెనుతుపాను ప్రజలను మరీ గడ్డు పరిస్థితిలో ముంచివేసినది.

సామాన్య ప్రజలు ప్రతకలేని పరిస్థితిలో ఈ పెనుతుపానువలన మరల ముఖ్య పంటలు కొబ్బరి, అరటి మొదలయిన మెట్ట పంటలు పూర్తిగా నాశనమై పోయాయి. కొబ్బరి, అరటి రెండు సంవత్సరాలవరకు కోలుకోదు. రైతులు వాటిద్వారా రాబడి రావడం చాల కష్టం. సుమారు రు. 50 లక్షలకు పైబడచేసే ఆస్తిపాస్తులకు నష్టం సంభవించినది. ఇండ్లు, పశువులు, మత్స్య పారిశ్రామికుల నావలు, తెప్పలు, వలలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

బారువనుంచి దెండుకూరువరకు గ్రామాలను పూర్తిగా పుప్పొన ముంచివేయగా ప్రజలు రెండురోజులపాటు రాబేర అనేక మైన ఇబ్బందులకు గురయారు.

1968 అక్టోబర్‌లో సంభవించిన తుపాను దెబ్బతో రైతులు దెబ్బతిన్నారు. ఏదో విధంగా రైతులు కోలుకుంటున్న స్థితిలో ఈ కాటక పరిస్థితులలో ఈ తుపాను మరల వారిని గట్టిదెబ్బ తీసింది.

ప్రజలలో నూటికి 95 మంది కాటియా కుల ఇండ్లలో నివసిస్తుండడంతో చాల మంది నిరాశ్రయులయారు. కొన్ని ఇండ్లు కూలిపోయాయి. రేగు, కొన్ని పెంకుటిళ్ళు కూడా కొన్ని దెబ్బతిన్నాయి.

ఇసుకలపాలెం రెవులో రెండు శవాలు తేలిన భోగట్టా నచ్చినది. ఇంకా కొంత మంది కనుపించడం లేదు.

తొమ్మిది మత్స్యకారుల గ్రామాలలో ఇండ్లు పూర్తిగా ఉప్పెనకు దెబ్బతిన్నాయి. 1,344 ఇండ్లలో 388 ఇండ్లు పూర్తిగా నేలపట్టం అయినవి. మిగిలిన ఇండ్లు బాగా దెబ్బతిన్నాయి.

48 గంటల పెనుతుపానుకు గురిఅయిన ఈ ఉద్యానవన ప్రాంతంలో నివసిస్తున్న కోస్తా మత్స్య పారిశ్రామికులకు సత్వర సహాయక చర్యలు గైకొనవలసి వున్నది."

లైబ్రరీల నిర్వహణకు సెన్సు చెల్లింపు అవసరం

రాజమండ్రి సభలో స్థానిక సంస్థలకు మంత్రి దేవానందరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, సెప్టెంబర్ 17—

ప్రభుత్వానికి పంచాయతీలు, మునిసిపాలిటీలు, జిల్లా పరిషత్తులు చెల్లించవలసిన లైబ్రరీసెస్సు సరిగా చెల్లించకపోతే గ్రంథాలయాలను జయప్రదంగా నిర్వహించడం సాధ్యం కాదని రాష్ట్ర టూరిజం, పౌరగ్రంథాలయాల శాఖల మంత్రి డాక్టర్ పి.హెచ్. దేవానందరావు మొన్న ఇక్కడ ఆల్కాట్ గార్డెన్స్‌లో జరిగిన సభలో స్పష్టంచేశారు.

పౌర గ్రంథాలయాలు గృహపరిపాలనా శాఖకి మునిసిపాలిటీలు స్థలాలు చూపితే వాటిలో లైబ్రరీ భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఆయన చెప్పారు గ్రంథాలయసంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్యోగాలను క్రమబద్ధంచేసి వారికి కూడ ఇతర ప్రభుత్వోద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను, ప్రయోజనాలను కలుగచేయడం జరుగుతుందని మంత్రి డాక్టర్ దేవానందరావు హామీ ఇచ్చారు.

సభకు పౌర గ్రంథాలయాల శాఖ డైరెక్టర్ శ్రీ కె.వి.వి. సుబ్బరాజు అధ్యక్షత వహిస్తూ రాజమండ్రిలో ఏర్పాటైన ఈ పౌర గ్రంథాలయానికి ఆంధ్ర కేసరి ప్రకాశం పేరు పెట్టవలసిందని సూచించారు.

ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు ఈ ఆల్కాట్ గార్డెన్స్‌లో స్వంతఇల్లు నిర్మించుకొని దానిలో నివసించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

తొలుత గౌతమీ గ్రంథాలయం కార్యదర్శి శ్రీ మహీధర రామమోహన్‌రావు ముఖ్య అతిథి డాక్టర్ దేవానందరావుకు స్వాగతం చెప్పారు.

సభలో పట్టణ మునిసిపల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు ప్రసంగించారు. తర్వాత ఆంధ్ర కేసరి యువజన సమితి అధ్యక్షుడు శ్రీ నాన్నె కేదారేశ్వరుడు మంత్రి డాక్టర్ దేవానందరావుకు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో ఆల్కాట్ గార్డెన్స్‌లో నాడు ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు నివశించిన గృహాన్ని ప్రభుత్వం ఖరీదుచేసి దానిలో ఆయన పేరిట పౌర గ్రంథాలయం ఏర్పాటు చేసేటట్టు చూడాలని కోరారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ వేమూరిపల్లి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

గ్రంథాలయాలకు ప్రారంభోత్సవం

అంతకుముందు రాష్ట్ర గృహనిర్మాణాల శాఖ మంత్రి శ్రీ దుక్కలాపు లక్ష్మణదాసు తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన 37 వ శాఖా గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యాన రాజమండ్రిలో ఏర్పాటైన నల్లవ పౌర గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో మంత్రి శ్రీ లక్ష్మణదాసు మాట్లాడుతూ ప్రతిగ్రామానికి కనీసం ఒక లైబ్రరీ ఏర్పాటుకాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

కర్నూలుజిల్లా వాలీబాల్ అసోసియేషన్

కర్నూలు, సెప్టెంబర్ 17— కర్నూలు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతనకార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు. అధ్యక్షులు డాక్టర్ పి. భాస్కరరెడ్డి ఉపాధ్యక్షులు శ్రీయుతులు రహిమాన్ ఖాన్ డాక్టర్ టి. గౌరయ్య, నాగేశ్ గౌడ్, కార్యదర్శి శ్రీ ఎస్. భవానీశంకర్, సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు లిల్లి లుకజమా, పి.బి. బ్రహ్మేశ్వరరావు కోశాధికారి, సభ్యులు శ్రీయుతులు జె. దామోదర్, సి. రాఘవాక్షమ్మ తిడేవరాజ్. హుసేనయ్య, వెంకటేశ్వర్లు-పాపిరెడ్డి, మహమూద్.

వచ్చే నెల అరవ తేదీనుంచి ఎనిమిదవ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే వాలీబాల్ టోర్నమెంట్స్‌లో పాల్గొనడానికి కర్నూలు జిల్లా జట్టు పంపడానికి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు నిశ్చయించారు.

పిడుగుపాటుకు వ్యక్తి దుర్మరణం

ముదిగొండలో దుర్ఘటన

గార్కిసేవర్లి, సెప్టెంబరు 17— అజ్మీరు జిల్లా కుదిగొండలో మొన్న ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షంలో హరిజనవాడలో ఒక ఇంటి పైభాగాన భయంకర ధ్వనితో పిడుగుపడిన ఫలితంగా అక్కడ నిద్రిస్తున్న రొడ్డు గంగయ్య అనే వ్యక్తి (50) వెంటనే మృతి చెందాడు.

పిడుగు మృతుని వెన్నుభాగం నుంచి దూసుకుపోయింది.

ఇంటిముందు భాగంలో నిద్రిస్తున్న అతని భార్యకు, పిల్లలకు ఎట్టి ప్రమాదం సంభవించలేదు.

ఇందికి ఈ ప్రమాదంవలన నివ్వెరపోనగా ప్రజలు పంటలను ఆర్పివేశారు.

యంగ్‌మెన్స్ క్లబ్బు

విశాఖపట్నంలో స్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబరు 17— ఇక్కడ యంగ్‌మెన్స్ క్లబ్బును శ్రీ డి. దాలకృష్ణమూర్తి సన్-సీ హోటలులో ప్రారంభోత్సవం చేశారు.

యంగ్‌మెన్స్ క్లబ్బులు 48 దేశాలలో 880 వున్నాయని, వీటిలో 20 వేల మంది సభ్యులు వున్నారని శ్రీ దాలకృష్ణమూర్తి తెలియచేశారు.

విశాఖపట్టణంలో ఇలాంటి సేవ చేసే క్లబ్బుల అవశ్యకత ఎంతైనా వున్నదని ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ ఎఫ్. ఎల్. డొలిజల్ అన్నారు.

రోటరీ క్లబ్బు మాజీ గవర్నరు శ్రీ సి. హనుమంతరావు, లయన్స్ క్లబ్బు మాజీ గవర్నరు శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు.

హైదరాబాద్ యంగ్‌మెన్స్ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ ఎం. వి. సుబ్బారావు కొత్త సభ్యులను క్లబ్బులకు ఆహ్వానించారు. ఈ క్లబ్బుకు ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీ వి. వాసుదేవన్-అధ్యక్షులు, శ్రీ కె. శ్రీరామమూర్తి- ఉపాధ్యక్షులు, శ్రీ ఎం. ఆర్. జోగారావు-కార్యదర్శి, శ్రీ ఎస్. సురేష్ కుమార్-సహాయకార్యదర్శి, శ్రీ ఎ. హెచ్. వి. నాగభూషణరావు-కోశాధికారి.

క్లబ్బు స్థాపన సందర్భంగా శ్రీయుతులు చిన్నదొరై, డి.ఎ. షా., వి. నరసింహారావు మాట్లాడారు. శ్రీ అకెళ్ళ శాస్త్రి వందన సమర్పణం చేశారు.

రాష్ట్ర చర్మకారసంఘం కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 17— చర్మకార బోర్డు నిజాం సంఘం రెండు సంవత్సరాల క్రితం ఏర్పడినా, దానివల్ల పేర్కొనదగిన ఫలితమేమీ లేదని, రాష్ట్ర చర్మకార సంఘం కార్యవర్గం నిన్న సమావేశమై అభిప్రాయ పడింది.

సమావేశానికి సంఘం అధ్యక్షుడు శ్రీ బి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

తమ సంఘం చేసిన సూచన మేరకు స్వయం ప్రతిపత్తి కల్గిన లెదర్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖతను చూపించి నందుకు హర్షం వ్యక్తం చేశారు.

గత సంవత్సరంగా లెదర్‌బోర్డు సమావేశం ఏర్పాటు చేయనందుకు అభిశంసన తెలుపుతూ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

హైదరాబాద్, సెప్టెంబర్ 17— తూకాలు, కొలతల విషయంలో చట్టాన్ని ఉల్లంఘించి నందుకు గత సంవత్సరం తమ శాఖ అయిదువేల కేసుల దాకా పట్టుకున్నదని, నేరస్థుల నుంచి జరిమానాలకింద మూడు లక్షల రూపాయలు వసూలు చేసినదని తూకాలు, కొలతల కంట్రోలర్ శ్రీ కె. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు.

1972 సెప్టెంబర్ 18 వ తేదీ సోమవారం
శ్రీ దుర్ముఖి నామ సంవత్సర
భాద్రపద శుద్ధ నవమి
దుర్గమీ: సా॥ 4_20
ఉత్తరాషాఢ: పూర్తి
వర్జ్యం: ప॥ 2_18 నుంచి 3_58 వరకు

* * *

1972 సెప్టెంబర్ 19 మంగళవారం
శ్రీ దుర్ముఖి నామ సంవత్సర
భాద్రపద శుద్ధ ఏకాదశి
ఏకాదశి: సా॥ 4_29
ఉత్తరాషాఢ: ఉ॥ 7_03
వర్జ్యం: రా॥ 11_06 నుంచి 12_43 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

విజయనగరంలో నగదు అపహరణ

రిక్షా వాలానుంచి మొత్తం సొమ్ము స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయన

హోటల్ పంచవటి

టూరిస్టు హోటల్
రాజమండ్రి.

నేడే ప్రారంభం

స్వగృహాన్ని మరిపించే సర్వ సౌకర్యాలనిలయం "హోటల్ పంచవటి"

శుభాభినందనలతో
విజయ రెస్టారెంటు
మరియు
విజయశ్రీ
రాజమండ్రి.

శుభాశీస్సులతో
★
ఆర్యభవన్
(ఉడిపి కాఫీ హోటల్)
ప్రో : సి. వి. రావు.
రాజమండ్రి.

"నటరత్న, పద్మశ్రీ"
ఎన్. టి. రామారావు
లాడ్జింగ్ సెక్షన్ ప్రారంభకులు

పూత గోదావరి నదీతీరంలోని రాజమహేంద్రవరం చారిత్రకంగా, పౌరాణికంగా ఎంతో ప్రసిద్ధి చెందినది. నన్నయాది మహా కవి పోషకుడైన రాజరాజ నరేంద్రుని రాజధానిగా, తాలూకా హెడ్ క్వార్టర్సుగా, సాంస్కృతిక నిలయంగా వాణిజ్య, విద్యా కేంద్రంగా, సంఘ సంస్కర్తగా, రచయితగా మహోజ్వలయశస్వియైనకుడైన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు, హాస్య చక్రవర్తి శ్రీ చిలకమర్తి, ఆస్థాన కవి, కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కొక్కొండ వెంకట రత్నం, వద్దాది సుబ్బరాయ కవి, పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి వంటి మహాకవులకు ఇది పుట్టినిల్లు.

పెక్కు కళాశాలలు, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు, సినిమాలు, నాటకసమాజాలు, సాంస్కృతిక సంస్థలు కలిగి, దిన దినాభివృద్ధి నొందుతున్న ఈ పట్టణంలో అధునాతన పద్ధతులలో ఒక చక్కని సకల సౌకర్య విలసితమైన టూరిస్టు హోటల్‌ను నెలకొల్పవలసిన అవసరం చాలా కాలంగా వుంది. కాశీ వెళ్ళిన యాత్రికులు గోదావరి స్నానానికి రాక మానరు. పరమ పవిత్రమైన గోదావరి తీరంలో మార్కండేయాలయం. పుష్కరాల రేవు, కోటిలింగాల రేవు—ఇంకా అనేక దర్శనీయ స్థలాలను చూడడానికేమి, వ్యాపారం కోసమేమి, కోర్టు పనులకేమి, పండలు చేయగా, ప్రజలు పరిసర గ్రామాల నుంచి రైళ్ళ మీద, బస్సుల మీద, పడవల మీద, లాంచీలమీద వచ్చివెడుతూవుంటారు.

విజయవాడ — విశాఖపట్టణంల మధ్య రాజమండ్రి ముఖ్యమైన పట్టణంగా పేరు పొందింది. గోదావరి రైలుస్టేషనుకు దగ్గర సరిగ్గా నది ఒడ్డున, విశాలమైన స్థలంలో భారీ ఎత్తున నిర్మింపబడిన అందమైన హోటల్ "పంచవటి".

చూడముచ్చటైన మూడంతస్తుల భవనం 30 గదులు. వీటిలో కొన్ని ఎయిర్ కండిషన్డు. రెండు రైల్వే వంతెనల మధ్య నల్లని గాలి విచ్చి దాహం తీర్చు మధుర జలాన్ని అందజేసే గంభీరమైన నదిని కన్నుల పండువగా చూడడానికి అవకాశమిచ్చే అతి సుందర దృశ్యం!

అతివిశాలమైన రెస్టారెంటు. శాకాహార, మాంసాహార ఫలహారాలు—భోజనాలు సరఫరా— వినోద ప్రదర్శనలకు రంగస్థలం.

అత్యంత అందమైన ఫర్నిచర్‌తో విశాలమైన వెలుతురు గాలి లోటులేని డాన్ అండ్ లాన్ ఎటాచ్‌డ్ గదులు, యూ-షోప్ బెడ్స్-ప్రియదర్శిని టెలిఫోన్-డబుల్ చానల్ మ్యూజిక్ స్పీకర్లు—మొజాయిక్ ఫ్లోరింగ్.

అందాలు చిందే రిసెప్షన్ హాలు—ప్రతి అంతస్తుకు విడిగా కాండీ, ఫ్యాన్సీ, బుక్—సిగరెట్ స్టాల్స్—లాండ్రీ సౌకర్యం.

24 గంటలు వేడి నీళ్లు, చన్నీళ్ళు, టైమ్ ప్రకారం భోజనచేసినవారికి వినయ సౌజన్యపూరితమైన సేవ.

500 మందికి ఒకేసారి అతిథ్య మియ్యగల రూఫ్ గార్డెన్, ఓపెన్ ఎయిర్ థియేటర్‌లు ప్రత్యేక విశేషం.

మధుర శాఖాహార, మాంసాహార భోజనపలహారాలు—ఇన్ని కల ఇంద్రభవన మిది. నిర్మాతలు కన్న సుందర సుదుదిర స్వప్నఫల మిది. రాజమండ్రి ప్రజలకు ఆనందమయమిది.

'రాజమహేంద్రవరానికే' గాక ఆంధ్రప్రదేశ్‌కే అలంకార మనదగ్గ హోటల్ పంచవటి శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు అసమాన కృషి ఫలితం.

సామాన్యమైన చదువులోనే విద్యాధ్యాసానికి వ్యస్తిచెప్పి ప్రింటింగ్ టెక్నాలజీలో అందెవేసిన చెయ్యిగా అరితేరిన శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు కృష్ణాజిల్లా ఎదుకపాడు వాస్తవ్యుడు. రోటరీ సెక్షన్‌లో మంచి నైపుణ్యం సంపాదించి బెంగళూరు, మద్రాసు, ఢిల్లీ నగరాలలోని దక్కన్ హెరాల్డు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ప్రెస్సు ఆఫ్ ఇండియా పత్రికలలో పనిచేసి స్వర్ణ వతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు పొందిన సమర్థుడు.

రాజమండ్రికి 1957లో వచ్చి వివాహం చేసుకొని హోటల్ పరిశ్రమపట్ల దృష్టి సారించారు. ముందు మామగారి హోటల్‌లో భాగస్వామిగా చేరి. దానిని అత్యంత సుందరంగా రూపొందించి. ఇప్పుడు అన్నగారు శ్రీ కుటుంబరావు, బావగారు దాసరి సత్యనారాయణతోను భాగస్వామిగా పంచవటి రెస్టారెంట్‌ను కన్నెర ఎయిర్ కండిషన్ రెస్టారెంట్‌ను ఉద్భవింపజేసి తీసుకువచ్చారు.

శ్రీ విశ్వేశ్వరరావు గొప్ప దాత. పెక్కు కళాభవనాల నిర్మాత. 'రాట'కి, లలిత కళా నికేతన్‌కు ఉపాధ్యక్షులు. రాజమండ్రి హోటల్ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా అసోసియేట్ సెక్రటరీగా, రాజమండ్రి వాణిజ్య మండలి డైరెక్టరుగా, వాణిజ్య మండలి బిల్డింగ్ ట్రస్టులో లైఫ్ ట్రస్టీగా, ఆలిండియా హోటల్ ఫెడరేషన్ సభ్యుడుగా శ్రీ విశ్వేశ్వరరావు చేసున్న బహుముఖ కృషి మిక్కిలి ప్రశంసనీయం.



శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు
ప్రొప్రయిటరు



శ్రీ టి. అంజయ్య
కార్మిక శాఖ మంత్రి
రూఫ్‌గార్డెన్-ఓపెన్ ఎయిర్ ఆడిటోరియమ్
ప్రారంభకులు

శ్రీమతి జమున రమణారావు
"కన్నెర" డీలక్స్ రెస్టారెంటు
ప్రారంభకులు

ఈ శుభ సందర్భంలో
మా హృదయ పూర్వక
శుభాకాంక్షలు
★
బాలరాజ్ హోటల్
డా॥ బాలరాజ్ హెల్తు క్లబ్
రాజమండ్రి.

శుభాశీస్సులతో
రాజా ఎ. మోహన్
సువర్ణా ఏజన్సీస్ అడ్వర్టయిజింగ్ కన్సల్టెంట్సు
గాంధీ నగరం—విజయవాడ-3.
ఫోన్ : 73959—73939

హోటల్ పంచవటి
చిరకాలం సవర్ధమానంగా
పెంపొందాలని ఆకాంక్షిస్తూ
రేవూరి వెంకటరంగం
ఆయిల్, రిఫైండ్ ఆయిల్ మరియు
తుషార్ వనస్పతి ఏజంటు
రాజమండ్రి.

హోటల్ పంచవటి
ప్రారంభ సందర్భంలో
సర్వ శుభములు ఆకాంక్షిస్తూ
ఎ. సి. వై. రెడ్డి
మేనేజింగ్ పార్టనర్ :
హోటల్ అప్సర, అజంతా, అలంకార్
రాజమండ్రి.

హోటల్ పంచవటి
ప్రారంభోత్సవ శుభసమయమున
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు
అంబటి వెంకటాయుడు,
తొండపు గంగరాజు,
మేనేజింగ్ పార్టనర్లు.
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రైస్ అండ్ ఆయిల్ మిల్స్,
శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్,
బిక్కవోలు — తూర్పు గోదావరి జిల్లా.

హోటల్ పంచవటి
ప్రారంభోత్సవం
సర్వ విధముల శుభప్రదం కావాలని
ఆశిస్తూ
దక్కన్ సామిల్స్ అండ్
టింబరు డిపో,
రాజమండ్రి.

ఈ నవవసంత శుభోదయ సమయాన అవతరించు
హోటల్ పంచవటికి
మా కుసుమాంజలులు
రాయవరపు కొండలరావు
ప్రొప్రయిటర్ :
కాటేరు గ్రనైటు మెటల్ క్వారీ,
శ్యామలా పవర్ క్రషర్,
శ్యామలా లారీ సర్వీసు, రాజమండ్రి-1



* నిర్మాణంలో సహకరించినవారు *

ఆర్కిటెక్టు	: ప్రోగ్రెసివ్ డిజైన్ అసోసియేట్సు, సికింద్రాబాదు	మొజాయిక్	: శ్రీ గోలి రాములు
కాపీ	: శ్రీ అప్పారావు, శ్రీ బుడే సాహెబ్	ఎయిర్ కండిషనర్స్	: బ్లూస్టార్ గోదావరి ఏజన్సీస్ ద్వారా
వడ్రంగము	: శ్రీ రంగనాయకులు, శ్రీ సత్యనారాయణ	ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ సప్లయి దారులు	: భాను ఎలక్ట్రికల్స్, రాజమండ్రి
ఎలక్ట్రికల్ కంట్రాక్టరు	: శ్రీ జార్జి	శానిటరీ సామానులు సప్లయి దారులు	: పూజి అండ్ కంపెనీ, రాజమండ్రి
పెయింటింగ్	: శ్రీ వెంకటరావు, శ్రీ సుబ్బారావు	సిమెంటు	: శ్రీ నాళం అప్పలరాజు, రాజమండ్రి
ఆర్టిస్టు	: శ్రీ మారేడు సూర్యనారాయణ	బరన్ & స్టీల్ సప్లయిదారులు	: కాకి శ్రీరామ కృష్ణారావు అండ్ కంపెనీ
గ్రిల్స్	: తాతారావు అండ్ బ్రదర్స్	టింబర్ సప్లయిదారులు	: దుర్గా సామిల్స్
వెల్డింగ్	: శ్రీ సి.హెచ్.వి. నన్నాపిరావు	పాన్సు	: ఉషా
శానిటరీ ఫిట్టింగ్స్ ప్లంబింగ్	: శ్రీ గోవిందరావు	కంకర సప్లయిదారులు	: శ్రీ రాయవరపు కొండలరావు.

హోటల్ పంచవటి
టూరిస్టుల సేవకై నిర్మింపబడిన
అవతరణ శుభ సందర్భంలో ఇవే మా హృదయపూర్వక
★ అభినందనలు ★
గణేష్ కాఫీ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
మేనేజింగ్ పార్టనర్ : బండారు చింతారావు
మెయిన్‌రోడ్. రాజమండ్రి. ఫోన్ : 953.

రాజమండ్రి పట్టణ ప్రాముఖ్యతకు మరొక సోపానం
నిర్మించి యాత్రికుల సౌకర్యానికి యెనలేని
సేవ చేయనున్న
హోటల్ పంచవటి
అధిపతి కివే మా శుభాకాంక్షలు
అడుసుమిల్లి సూర్యనారాయణ
"ఎ" క్లాస్ రైల్వే కంట్రాక్టరు మరియు లారీ ఓనర్
రాజమండ్రి.

రాజమండ్రికి గర్వకారణమైన
హోటల్ పంచవటి
ప్రారంభోత్సవ శుభసమయంలో మా హార్దికాభినందనలు
ఛాంబర్ ఆఫ్ కామర్సు, ప్రెసిడెంట్ : ఎ. సి. వై. రెడ్డి
రాజమండ్రి.

శుభాకాంక్షలతో
జి. యస్. చలపతిరావు,
ఆర్యాపురం — రాజమండ్రి
బైర్లు, కలప, హోటారు విడి భాగములు, లిక్కో, "పుష్టి" కోళ్ళ, పశువుల ఆహార విక్రేతలు
ఆఫీసు మరియు షాపు { విక్రమ్ మహలు వెనుక, గోకవరం బస్‌స్టాండు, రాజమండ్రి.

రాజమండ్రిలో హోటల్ పంచవటి
నిర్మాణము ఆంధ్రప్రదేశ్‌లోని
హోటల్ పరిశ్రమకే గర్వకారణము
పొట్లూరి కేశవరావు, ఫోన్ : 1161,
శ్రీ దుర్గా సామిల్స్ అండ్
టింబర్ డిపో,
ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్‌కు ట్రాన్సుపోర్టు కంట్రాక్టరు.
రాజమండ్రి.

రాజరాజ నరేంద్రుడు పట్టపురాణియైన రత్నాంగదెవి నివాసమునకున్నూ, పవిత్ర గోదావరి పుష్కరరేవుసకున్నూ, పురాతనమైన మార్కండేయస్వామి దేవాలయమునకున్నూ దగ్గరలో రాజమండ్రి పురజనులకేకాక, యావదు ప్రజలకూ ఆయురారోగ్యములు సౌఖ్యము విరచింగా, వాస్తుబద్ధముగా కళాతపస్వియైన శ్రీ కోగంటి విశ్వేశ్వరరావుగారు స్వంత మేధాశక్తితో కన్నులకింపుగా నిర్మించబడిన
హోటల్ పంచవటి ప్రారంభోత్సవ శుభ సందర్భమున
ఇవే మా హృదయపూర్వక అభినందనలు
కేతినేని బ్రదర్స్, కేతినేని ఎంటర్‌ప్రైజెస్,

డీలక్స్ హోటల్, హైక్లాసు బ్రాహ్మణ భోజన. కాఫీ, విశ్రాంతి భవనము, ఫోన్ : 2231.	మనోరమ హోటల్, హైక్లాసు మిలటరీ భోజన హోటల్ ఫోన్ : 2218.

రాజమండ్రి.

రాజమండ్రి పట్టణంలో పవిత్ర గోదావరి తీరాన అత్యంత ఆకర్షణీయంగా నిర్మింపబడి. మాచే సప్లైకాబడిన నవీన రంగులతో శోభాయమానంగా అలంకరింపబడిన
హోటల్ పంచవటి
ప్రారంభోత్సవ శుభ సమయమున మా శుభాకాంక్షలు
శ్రీ వెంకటరమణ పెయింట్ స్టోర్సు
మెయిన్ రోడ్ — రాజమండ్రి. ఫోన్ : 1112

హోటల్ పంచవటి
ప్రారంభ శుభముహూర్తాన
మా మనః పూర్వక అభినందనలు
తమ్మన వీర వెంకట సూర్యకృష్ణారావు,
ప్లైవుడ్, కమర్షియల్ ప్లైవుడ్, టేక్,
రోజ్‌వుడ్, వెనీర్ మరియు గ్లాస్ మర్చంటు
రాజమండ్రి.

హోటల్ పంచవటి
ప్రారంభ శుభసమయాన
ఇవే మా శుభాశీస్సులు
రామకృష్ణా వైన్ సెంటర్
Dealers in Quality Indian & Foreign Liquors and all kinds of Beer.
H. O. రంగ్రీజుపేట — బ్రాంచి : ఇన్నీసుపేట
రాజమండ్రి

మహత్తర అవకాశము

రు. 17/-లకు మాత్రమే. రు. 12,16000/-లకు 29,600 అవకాశములు బెనాజిర్ సమర్పిస్తుంది 100 బిజాజ్ స్కూటర్లు కూడ ఇందులో కలవివున్నవి

వివరములు :
రు. 17/-ఒకసారి మాత్రమే డిపాజిట్ చేయండి

డ్రాలు 100 ప్రతి నెల	స్కీము చివరలో ప్రతి సభ్యునికి రు. 15/-లు తిరిగి యివ్వబడును.

ప్రతి నెల 296 అదృష్టవంతమైన అవకాశములు

మొదటి లకీ డ్రా : 17—10—1972

30-9-1972 నాటికి మెంబర్‌షిప్ పొందిన సభ్యులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వబడును
మెంబరుషిప్ కొరకు రు 17/-లు మాత్రమే
మనీఆర్డరు లేక బ్యాంక్ డ్రాఫ్ట్‌ద్వారా పంపండి
ప్రతి నగరములోను పరపతి గల ఏజెంట్లు కావలెను.

Benazir Financiers & Chit Fund Co. (Pvt.) Ltd.
70, Link Road Railway Station, Amritsar.

వైద్య నిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్త్మా, సరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు(ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) కింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవాసేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకాసం, సరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యులను సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించే వేళ : ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు—సంప్రతింపునకు ఫీజు రు. 3_00

ప్రతి నెల	బసచేసే ప్రదేశం
18&19	హైదరాబాద్—తాజ్‌మహల్ హోటల్, అబిడ్ రోడ్.
20	ఖమ్మం—కేశవమహల్ లాడ్జి (మైసూర్ కేఫ్) బస్‌స్టాండ్ దగ్గర.
21	రాజమండ్రి—శాంతి నివాస్, మెయిన్ రోడ్.
22	తాడేపల్లి గూడెం—శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదురుగా.
23	విజయవాడ—మోడరన్ కేఫ్, సామారంగం చౌక్.
24	గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నరసరావుపేట — శ్రీనివాస లాడ్జి, తాలూకా ఆఫీసు వద్ద.
26	ఒంగోలు—హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు — శ్రీ కోమల లాడ్జి, జె. జి. వీధి.
28	తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ వద్ద.

Karthikeya Vaidyasalai,
PALANI. Tamil Nadu.

ఋణాల చెల్లింపులో వర్ధమాన దేశాల చిక్కులు

ఎగుమతుల హెచ్చింపు జరగకపోతే తప్పవని ప్రపంచం బ్యాంకి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17—

ఎగుమతుల అభివృద్ధి జరగక, సులభ పద్ధతులలో ఋణాలు లభించకపోతే భవిష్యత్తులో వర్ధమాన దేశాలు ఋణాలు తిరిగి చెల్లించే విషయంలో తీవ్రమైన చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుందని ప్రపంచం బ్యాంకి హెచ్చరించింది.

1972 సంవత్సరానికి తయారు చేసిన వార్షిక నివేదికలో 1970లో ఋణాలు తిరిగి చెల్లించడం 18 శాతం పెరిగిందని పేర్కొన్నారు.

అభివృద్ధి దోరణులలో వర్ధమాన దేశాలు ప్రపంచ స్థాయిలో గత పది సంవత్సరాలలో 5.5 శాతం సగటు వార్షిక అభివృద్ధి కనబరచినప్పటికి, బడుగువర్గాల జీవనానికి సంబంధించి వాస్తవాలు విషాదకరంగా వున్నాయని వివరించారు.

దేశాలకు మధ్య, ప్రాంతాలకు మధ్య ఆదాయాలలోను, అభివృద్ధిలోను తీవ్రమైన వ్యత్యాసాలున్నాయని పేర్కొంటూ ప్రపంచంలో పేదరికం భారం తగ్గడానికి బదులు హెచ్చుతున్నదని అభిప్రాయం వెలిబుచ్చారు.

జనాభా పెరుగుదలతోపాటు, రాబడి వంపిణీలోని చిక్కులు, నిరుద్యోగం, విద్యా విహీనత, పోషకాహారలోపంవంటి సమస్యలు అభివృద్ధి ప్రయోజనాలు పూర్తిగా దక్కక పోవడానికి కారణమవుతున్నాయని వివరించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు వనరులు చాలావరకు అయా దేశాలలోనే లభిస్తున్నప్పటికి, వర్ధమాన దేశాలకు ఇతర దేశాల నుంచి వనరులను సేకరించడంలో పెద్ద మార్పులేదని పేర్కొన్నారు.

1970,1971 లలో అభివృద్ధి సహాయం 81 కోట్ల డాలర్ల వరకు పెరిగినప్పటికి, ఇంకా పేర్కొన్న దేశాలు తమకు నిర్ణయించిన లక్ష్యాలను పరిపూర్తిచేయడంలేదని వెల్లడించారు.

80 వర్ధమాన దేశాలకు విదేశాలనుంచి లభించే ఆదాయం 11 శాతం పెరిగిందని, ఈ దేశాలమొత్తం ఋణం 38 శాతం పెరిగిందని వెల్లడించారు.

300 కోట్ల డాలర్ల ఋణాలు

1972 జూన్ 30 తో అంతమయిన సంవత్సరంలో ప్రపంచం బ్యాంకి వర్ధమాన దేశాలకు ఇచ్చిన ఋణాలు. పెట్టుబడులు 300 కోట్ల డాలర్లకు చేరుకున్నవి.

40 దేశాలలో 1 6.60 కోట్ల డాలర్ల మేరకు 72 బ్యాంకి ఋణాలు ఇచ్చారు. ప్రపంచం బ్యాంకి అనుబంధ సంస్థ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 38 దేశాలలో 74 పథకాలకు వందకోట్ల డాలర్లు ఋణాలు ఇచ్చింది.

అంతర్జాతీయ ఆర్థిక సహాయ సంస్థ 17 దేశాలలో 23 కార్యక్రమాలకోసం 11.60 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టింది.

ప్రపంచం బ్యాంకి క్రొత్త రంగాలలో కూడా ఆర్థికసహాయం చేస్తున్నది.

ఇండియా ఋణం

ఈ సంవత్సరంలో ఇండియా వర్ధమాన దేశాలన్నిటికంటె ఎక్కువ మొత్తం ఋణం తీసుకున్నది.

1971 లో 24.34 కోట్ల డాలర్లు (183 కోట్లు) ఋణంతీసుకున్న ఇండియా 1972లో 47 21 కోట్ల డాలర్లు (355 కోట్లు) ఋణం తీసుకున్నది.

ప్రపంచం బ్యాంకి, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఇండియాకి ఇచ్చిన మొత్తం ఋణాలు 313.20 కోట్ల డాలర్లు అయినవి.

అయితే ఇండియా సహాయక దేశాలు చేసిన సహాయం అంతకుముందు కంటె తగ్గింది.

1972_73 లో ఇండియా ఋణవిమోచన చర్యల గురించి సహాయక దేశాల పరిమితిలో సంప్రతింపులు జరుగుతున్నపని నివేదికలో వెల్లడించారు.

బ్యాంకి ఇచ్చిన ఋణాలలో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఇచ్చిన ఋణం 41.22 కోట్ల డాలర్లు భారత పారిశ్రామిక ఋణం, పెట్టుబడి సంస్థకు ఇచ్చిన అరు కోట్ల డాలర్లు వున్నాయి.

అభివృద్ధి సంస్థచేసే సహాయంలో సంపన్న దేశాల విరాళాలు అలస్యం కావడం వల్ల ఆలస్యం జరుగుతున్నది.

ఈ సంస్థ ఇచ్చిన మొత్తం వందకోట్ల డాలర్లలో ఇండియాకు 41 శాతం లభిస్తుంది.

ఇండియాలో వివిధ కార్యక్రమాల నిమిత్తం ఈ ఋణాలను వినియోగిస్తారు. దీనిలో కొంత పోషంపాడు ప్రాజెక్టుకు లభిస్తుంది. దక్షిణాసియా దేశాలకు ఇచ్చే ఋణం పెరిగిందని వివరించారు.

ములుగు తాలూకాలో ఒక తీవ్రవాది అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 17— వరంగల్ జిల్లా, ములుగు తాలూకాకు చెందిన కొండలలో పోలీసులకు, అయిదుగురు తీవ్రవాదులకు మొన్నజరిగిన ఒకపోరాటం తరువాత తీవ్రవాదుల మురాపచెందిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

ఎవరికీ గాయాలు తగులలేదు. మిగిలిన నలుగురు తీవ్రవాదులు తప్పించుకున్నారు.

రాజోషి భార్యకు గులాబు కొవడం మూలంగా ఏదో చిక్కుసమస్యలో బాధపడుతున్నట్టున్నాడు! ఆ సమస్యను పరిష్కరించగలిగాడో లేదో వెళి చూద్దాం!
ఈ నెల 22 నుండి
విజయవాడలో నూతన థియేటర్ శ్రీకనకదుర్గ A.C. ప్రారంభచిత్రం!
గుంటూరు: రంగమహల్
కాకినాడ: స్వప్న A.C

29-9-72 నుండి
వైజయంతి: జగదాంబ 70 M.M. (A.C)



యువకవిత్వ సోయగాల
జోహార్ సలామ్
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
శ్రీ వెంకటదుర్గాలక్ష్మి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao

సినిమా ప్రకటనలు - తప్పక చూడండి!

నేడే చూడండి
శ్రీ పద్మాలయ మూవీస్
అగ్నిపరీక్ష
కృష్ణ, విజయనిర్మల

సుజాతతో కృష్ణకు
విడాకులు
దంపతులు
నిర్మాత-దర్శకుడు: కె. వి. మాంబరధరరావు
కలర్స్ లో

కృష్ణ సమర్పించు
మంజుల పిక్చర్స్
9 వ వారం
పండంటి కాపురం
నిర్మాత: జి. హనుమంతరావు
దర్శకత్వం: పి. లక్ష్మీదీప్త
కృష్ణ, విజయనిర్మల, కలర్స్ లో

నేడే చూడండి
ఉత్తమ చిత్ర
మనసు - మాంగల్యం
నాగేశ్వరరావు, జమున

త్యాగాలకి, అనురాగాలకి ప్రతిరూపమయిన యువతి కథ!! చూడండి!
అబ్బాయిగారు అమ్మాయిగారు
నిర్మాత: ఆర్. నారాయణ
దర్శకత్వం: నిర్మాత: రామచంద్రరావు
శ్రీశ్రీ సినిమా B.A. (Hons)

రాజకుమారిలో 96వ రోజు
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
దత్తపుత్రుడు
నాగేశ్వరరావు, వాణిశ్రీ
నిర్మాత: టి. కృష్ణమూర్తి.
దర్శకుడు: టి. ఎల్. బాబు.

88 వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు - దానవుడు
శోభన్‌బాబు, శారద



నిన్నరాత్రి నిన్ను చూస్తి కల్లోనపిల్లా
అది నిజమైంది చూసుకోవే తెల్లారేకల్లా!
సంగీత చక్రవర్తి, కె.వి. మహదేవన్ సృష్టించిన హిట్ సాంగ్స్‌గల చిత్రం!



సర్వాయి పాపడి కోసం
వేడు తరాలుగా వేచి యున్న
తెలుగు 'ఆడపడుచు, బిలకపాప
పూజలు, ఆరాధనలు ఎలాఫలిస్తాయో!
చిత్రం చూచి తెలుసుకోండి!

నా భాస్య కళా చిత్రవారి
రభస
పాపన్న
(ఉక్కుమనిషి కలర్)
నిర్మాత: డి. రామారావు
భాష్యగ్రహణం: దర్శకత్వం
షహీదులాల్
లక్ష్మీ పిక్చర్స్ రిలీజ్

మద్రాసు న్యూ యార్క్ మద్రాసు



న్యూ యార్క్ మరియు తిరుగు ప్రయాణమునకు ఒక వైపు ప్రయాణమునకయే చార్జీలకంటె తక్కువ!

మా 14/120 రోజుల విలాస ప్రయాణపు చార్జీలు యీ ప్రయాణమునకు రు. 4764 మాత్రమే.
ప్రతి రోజు న్యూ యార్క్‌కు 747 విమానములు వెడతాయి.

బొంబాయి/న్యూ యార్క్/బొంబాయి	రు. 4004
ఢిల్లీ/న్యూ యార్క్/ఢిల్లీ	రు. 4004
కలకత్తా/న్యూ యార్క్/కలకత్తా	రు. 4732

ఎయిర్-ఇండియా
మీకు డబ్బును పొదుపుచేసే ఎయిర్‌లైన్

(A1.5014)

హార్తి వివరములకు యీ ఎడ్రసుకు సంప్రదించండి: మద్రాసు: ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్, 151 మౌంట్ రోడ్, ఫోను: 86193 ■ మదురై: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, పాండ్యన్ హౌస్, వెస్ట్ పెరుమాళ్ మేస్త్రీ స్ట్రీట్, ఫోను: 22785 ■ కోయంబత్తూరు: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఇండియా హౌస్, ట్రిచి రోడ్, ఫోను: 22743 ■ కొచ్చిన్: ఎయిర్-ఇండియా హౌస్, ఎర్నాకుళం సౌత్, మహాత్మా గాంధి రోడ్, కొచ్చిన్ 16, ఫోను: 31295, 32465 & 33276 ■ హైదరాబాదు: 5-9-88 ఫతే మైదాన్, ఫోను: 36747 ■ బెంగుళూరు: 64, మహాత్మా గాంధి రోడ్, ఫోను: 50165 & 51344 ■ మంగుళూరు: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, మోతి మహల్ హోటల్, ఫర్నీచర్ రోడ్, ఫోను: 4669 ■ త్రివేంద్రం: 'ది గ్రేస్', 9/675 శాస్త మంగళం ■ విశాఖపట్నం: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, 24-1-21 థాంప్సన్ స్ట్రీట్, ఫోను: 2673 & 4665.
లేక మా జెనరల్ సేల్స్ ఏజెంటులైన ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను (మద్రాసులో తప్ప) లేక మీ ట్రావెల్ ఏజెంటును సంప్రదించండి.

శ్రేష్ఠతా-ప్రియులైన గృహిణులకు

ఇదిగో తీసుకోండి ఇప్పుడు గోద్రేజ్ వారి చాలా బాగుగా ఉతికే కీలకం. గోద్రేజ్ వారి క్రొత్త చావిబార్ సబ్బు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది. కారణం, అది ఎక్కువ నురుగునిస్తుంది, చాలా కాలం ఉపయోగపడుతుంది. నేడే అనుకూలమైన హోల్-బార్ ప్యాక్ తీసుకోండి.

గోద్రేజ్
చావి బార్ సబ్బు చాలా బాగుగాను, ఎక్కువ బట్టలను ఉతుకుతుంది.